# అభిమానం

## ఎస్. ఆర్. నంది

మెట్లెక్కి, పొట్టి గుమ్మం తలకి ఢీక్కోన కుండా తల వంచుకొని లోపలికి వస్తున్న ఆకారాన్ని హరికెన్ లాంతరు చిమ్నీ తుడుస్తున్న రాధ, అలా పరీక్షగా చూస్తూవుండి పోయింది. ఆకారం చిరునవ్వు నవ్వుతూ —

"ఆదేమిటలా తేరపారి చూస్తున్నావ్" అంది.

రాధ ఆకారాన్ని ఆనవాలు కట్టింది. ఆనవాలు పట్టగానే సిగ్గు దొంతరలయింది. కంగారు పడుతూ పైట భుజం చుట్టూ కప్పుకొని.

"నువ్వా ... ఎప్పుడు రావటం ?"

ఇప్పుడే మెయిల్లో.

ఒంటరిగానా

లేదులే. సుజాత కూడా వచ్చింది.

తర్వాత ఏమనాలో అర్ధంకాక తొట్రుపడుతూ చూసింది. ఆ కంగారులో అతిథిపట్ల తన బాధ్యతనుకూడా మరచిపోవడంతో అతనే పక్కనున్న ముక్కాలిపీట లాక్కుని కూచున్నాడు.

ఇంట్లో బొంగురుకంఠం వినిపించడం వింతనిపించినట్టుంది: దొడ్లో కొబ్బరిచెట్టు కింద గెంతుతున్న రాధ రెండేళ్ళ కొడుకు మెల్లగా తల్లి పక్కకు చేరి ఆగంతకుడ్ని చిత్రంగా చూడ మొదలు పెట్టాడు.

రాజు బాబాయ్ .... నమస్కారం చెయ్యి బాబు అంది రాధ.

వాడు నమస్కారం చెయ్యలేదుగాని రా బాబు అని చేతులు చాచిన రాజు దగ్గరకు వెళ్ళకుండా తల్లి వెనక్కి నక్కిపోయాడు.

ఏం పేరు

నాన్నగారి పేరే పెట్టాను. అని కొడుకుని ఆప్యాయంగా చూసుకుంది.

ఆ చూపుని చిత్రాతిచిత్రంగా అర్ధం చేసుకున్నాడు రాజు: ఇక తనజీవితంలో తనది అని చెప్పుకోగల నిక్షేపం వీడొక్కడే అనే గూఢార్ధం స్ఫురించిం దతనికి.

రాధ కిప్పుడు ధైర్యం చిక్కింది. చిన్నతనంలో తామిద్దరూ ఆడుకుని చేతులు చేతులు కలుపుకుని తిరిగిన చనువూ సన్నిహిత్యాన్ని జ్ఞప్తికి తెచ్చుకొని, రాజునినేనేమి టిలా మన్నిస్తున్నాను అనుకుంది.

పెళ్ళయి వాలుగేళ్ళయింది కాని చెల్లిలింతవరకూ చూపించనేలేదు, ఏం మేమేమన్నా కొరుక్కు తినేస్తామనా? బావా

రాజుచిరునవ్వునవ్విఅదేప్రశ్నని తనూ వేశాడు.

పెళ్ళయి వాలుగేళ్ళయింది — కాని మీ ఆయన్ని యింతవరకూ చూపించనే లేదు ఏం అమాట రాజు పూర్తి చెయ్యనేలేదు. —

తనకి తెలుసు ఆ ప్రశ్న రాధని బాధిస్తుందని అయినా వేశాడు. ఆమె మనోగత భావాన్ని తెలుసుకోవాలని. కొబ్బరాకుల సందుల్లోనించి జారి పడుతున్న వెన్నెల కాంతిలో ఆమె ముఖాన్ని చూసిన రాజుకి సరిగ్గా అదే బుజువైంది.

తనకి పూర్వ జన్మల సుకృతాలమీద, ఖర్మ విధి — ఇత్యాది వాటిమీద నమ్మకం లేదు అయినా అప్పుడప్పుడు చిత్రంగా అతను అనుకుంటూ వుంటాడు. అవే గనక తమ మధ్యకు రాకుండా వుండి వున్నట్టయితే ప్రస్తుతం సుజాత వున్న స్థానంలో రాధ వుండేదని! చిల్లులు పడే బుగ్గల్ని మరింత ఒయ్యారంగా తిప్పుకొంటూ, నిండుగా. నవ్వుతూ తనతోబాటు, గోదావరి ఒడ్డమ్మటా, సినిమాలకీ —

'బావా'

ఉలిక్కిపడ్డాడు.

'భోంచెయ్యి'.

రాజు చిరునవ్వు నవ్వాడు. ఏదో చెబుతుండగా సగంలో అడ్డి రాకరాక వచ్చావు, ఈపూట నా ఆతిథ్యం స్వీకరించు. రేపు మళ్ళీ నీకు దయ కలుగుతుందో లేదో.

అదేం ఈవాళ వచ్చినవాణ్ణి రేపుకూడా రాలేనా?'

ఏమో! మీ ఆవిడ రానిస్తుందో లేదో?'

రాజు గతుక్కుమన్నాడు. రాధకు సుజాత మీదగల ద్వేషం, ఈర్ష్య ఈవిధంగా బహిర్గతం చేసిందా? కనీసం సుజాత ఎలావుంటుందో కూడా చూడని రాధకు యింత అసూయ ఎందుకు కలిగిందో!

ఎందుకు కానివ్వదు? సుజాత అలాంటిది కాదు.'

అవును విన్నాను.' అంది, ఆస్వరంలో ఎంత హేళన! 'చాలా మంచిదట! తార్కికంగా ఆలోచించాడు. అవునునిజమే. రాధవైవాహికజీవితంలో ఏమీ సుఖించలేకపోయింది. ఆ జీవితం గురించి, తియ్యటి కలలుకని చివరికి అవి అడుగడుగునా ముక్కలు ముక్కలు కావడంతో ఆమెకు మిగిలింది ఆ నిరాశలూ, విట్టూర్పులూను, వాటికి కారణభూతులైన వారిమీద ఈర్ష్యలూ, అసూయలూ ఆగ్రహాలూ కాక మరేమిటి?

ఆమె ప్రస్తుత జీవితానికి తనుకూడా ఒక కారణమేమో! రాధ అమ్మావాళ్లూ ఆమెను తన కిచ్చి పెళ్లిచేస్తామన్నపుడు తనవాళ్ళు చెప్పిన సాకు 'వాడి చదువు పూర్తి కానివ్వం' డని. చదువు పూర్తయాక ఉద్యోగం కానివ్వమని. ఉద్యోగమూ దొరికాక ఇక చెప్పగలిగే వంకలు దొరక్క 'సరే చూదాం లెండి' అని. తనవాళ్ళు రాధ సంబంధానికి ఎందుకిలాంటి అభ్యంతరాలు చెబుతున్నారో ఒకంతట బోధపడలేదు. ఆ అమ్మాయికి ఒక కన్నొంకరా, కాలొంకరా? కుటుంబం కూడా చాలా మంచిది. తల్లిదండ్రులు కూడా ఎంతో సత్యకాలపు మనుషులు. మరి ఈ సంకోచం దేనికో? రాధ కనీసం స్కూల్ ఫైనలన్నా చదువుకోలేదన్న కారణం వల్లే తనవాళ్ళు ఈ అర్ధంలేని అభ్యంతరం చెబుతున్నారనే నిర్ణయానికి వచ్చిన రాజుకి చివరికి అసలు కారణం చెవిలో పడింది: 'ఆపిల్ల జాతకంలో విధవరికం వుందట!' రాజు ఒక నవ్వు నవ్వాడు. జాతకాల్లోనూ, జ్యోతిష్యాల్లోనూ నమ్మకంలేని రాజే ఒకనాడు ఒక జ్యోతిషుని దగ్గరకు దొంగతనంగావెళ్లి చెయ్యి చూపించుకుంటే నీకా అమ్మాయితో వివాహం కా'దనే నగ్నసత్యం లాంటిదాన్ని ఖంగున వినవలసి వచ్చింది. అదీ ఖాతరు చెయ్యలేదు తను. తిన్నగా వెళ్లి రాధనే అడిగేశాడు 'మనం ఎక్కడికన్నా పోయి పెళ్లి చేసేసుకుందాం' అని.

'వెళ్లిపోవడమే' అంది బయట ప్రపంచమంటే ఏమిటో తెలీని రాధ.

చివరకు రాధతల్లిదండ్రులు ఆమెకోసం మరో సంబంధాన్ని వెతికారు; ఎన్ని సంబంధాలు! ఎన్ని వూళ్ళు! అవార్తలు తన కెప్పటికప్పుడు తెలుస్తూనే వుండేవి.

తనకీ సంబంధాలు వచ్చేవి. అందం అర్ధం వున్న అంగనలెందరో చూపింపబడ్డారు. అన్నిటినీ తిరస్కరించారు. కాని చివరకు తండ్రి అన్న మాటలకు కష్టపడి యిష్టం లేకపోయినా ఒక సంబంధానికి తల వూపాడు. సుజాతతో పెళ్లయిపోయింది. సరిగ్గా తన పెళ్లయిన రెండునెలల లోగానే రాధ పెళ్లికూడా అయింది.

తనెంత ఏడ్చుకున్నాడో! ఎంత బాధపడ్డాడో! కాని తన బాధనిగాని, వ్యధనికాని ఒకళ్లతో చెప్పుకోలేదు. అలా చెప్పుకొని ఎదిరించి వుండి వున్నట్టయితే రాధ యిప్పుడిలా ఈ 'అడవి' లాంటి



# నీలి నీడలు ...

డి. వెంకటేశ్వరరావు

ప్రదేశంలో అన్నలనీ అక్కల్నీ తమ్ముళ్లనీ తండ్రినీ కాదని విడిపోయి ఆ ఒక్కగాని ఒక్క కొడుకుతో సర్వం త్యజించిన యోగినిలా ఈ పూరి పాకలో నివసిస్తూ వుండేదా?

'ఈ జీవితం ఎంత హాయిగా వుందనుకున్నావ్ బావా!' అంది రాధ ఆకస్మాత్తుగా.

తనని సూటిగా అంకుశంతో పొడిచి ఉడికించాలనా రాధ అభిప్రాయం? లేకపోతే ఏవిటీ అర్థం లేని మాట! తనకీ ఆమెను ఎత్తిపొడవాలనిపించింది.

'ఏ జీవితం హాయిగా వుంది? ... భర్త లేకండా నా అన్నవాళ్లనందర్నీ విడిచిపెట్టేసి మేడల్లో పరుపుల్లో విహరించవలసిన అనుభవాలని కాళ్ల దన్ని ఈ చెమ్మలూరే మట్టి గుడిసెల్లో కుళ్లి కాల్వలపక్కన జానెడు పొట్టకోసం కుట్లు మిషన్లు కుట్టుకొని ప్రైవేట్లు చెప్పుకొనే బ్రతుకునేనా 'హాయిగా' వుందని అంటున్నావ్?' — ఉద్రేకంగా కసిగా అన్నాడు. తన మాటలకు బాధపడి కళ్లనీళ్లు తిప్పుకుంటుందేమో అనుకున్నాడు కాని రాధ చిరునవ్వుతో అంది:

'ఆఁ ఈ జీవితమే'

ఈ మాటకి రాజుకి ఏం అనడానికీ తోచలేదు.

తమిద్దరికీ పెళ్లికాకండా తప్పిపోయిన అనుభూతిని తల్చుకొని మరింత కసెక్కిపోయాడు. రాధను తను హృదయపూర్వకంగా ప్రేమించాడు. చెయ్యి దాటిపోయాక విచారించాడు. 'ఆమె జీవితం హాయిగా గడచిపోతే చాలు' అని మనస్సులో అనుకునేవాడు. ఆమె గురించి ఎవరు యింట్లో చెప్పుకున్నా జాగ్రత్తగా వినేవాడు. అత్తారింట్లో ఆమె జీవితం నరకంలా తయారయిందని విన్నప్పుడల్లా ఎంత బాధపడేవాడో!

రాజు మౌనం చూసి రాధే మొదలుపెట్టింది:

'ఆ దొడ్లో కొబ్బరిచెట్లూ, అటుమీద గోదావరి పైన ఆకాశం, చంద్రుడు నక్షత్రాలూ ఈ చల్లని గాలి — వీటిగురించి ఆలోచించే స్థితి అవకాశం నాకు ఎప్పటికైనా కలిగివుండేవా సంసారంలో పడివుంటే?'

రాజు దీనికీ మాటాడలేదు. రాధ యిప్పుడు కాస్త గంభీరంగా మాట్లాడింది.

''నా' అన్నవాళ్లనందర్నీ విడిచిపెట్టేశానని కదా నువ్వన్నది? నిజమే — వాళ్లను నేను విడిచిపెట్టేశానో, వాళ్లే విడిచిపెట్టేటట్టు చేశారో నాకు అర్థంకాదు. అమ్మ వున్నంతవరకూ నాకు పుట్టింట్లో ఏలోటూ లోపం లేకుండానే జరిగింది. ఒకసారిలాగుంది రెండో వదిన ఏదో దెప్పింది: ఏమందో సరిగా జ్ఞాపకం లేదుగాని — 'మొగుణ్ణి విడిచిపెట్టేసి ఏముఖంతో నమ్మా పుట్టింట్లో కాపరంపెట్టావ్' అన్నభావం స్ఫురించేటట్టు అంది. ఎంత ఏడ్చుకున్నానో ఎందుకొచ్చిన బ్రతుకు? చచ్చిపోవాలనిపించింది. కాని నా ప్రాణానికి పీడొకడున్నాడుగా?' అంటూ కొడుకుని చూపించింది.

వాళ్ల మాటలు వాడికేం అర్థంకాక యిద్దరి వేపూ చూస్తూ కూచున్నాడు. రాధ మళ్లీ అంది:

'వదిన అందని కాదుగాని, నాకు నిజంగా అప్పుడే జ్ఞానోదయం కలిగింది. జీవితం అప్పుడే నిశ్చయమయి పోయింది. ఇహ అత్తవారింట్లో ఎలానూ స్థానంలేదు. నా శేష జీవితం ఎలా గడవాలో అన్నదే పెద్ద సమస్య అయింది ఎన్నో ఆలోచనలు — వాటికి అర్థం పర్థం వుండేదేదికాదు. ఒకానొకప్పుడు ఆలోచనలో ఏవో స్వర్గాలు కనిపించేవి ఆ భావాలు ఎంత తియ్యగా వుండేవి! కాని తీరా జీవితంలోకి దిగాక ఆ ఆలోచనలన్నీ అర్థంలేని కథల్లా తయారయాయి. ఎన్ని ఉపాయాలు ఈ జీవితంకోసం! చివరికి ఒకొక్కటే ఆలోచన తట్టింది. స్వతంత్రంగా బ్రతకాలని'.

'అందుకనేనా యిక్కడ కొచ్చేశావ్.' అన్నాడు రాజు మధ్యలో.

'స్వతంత్రంగా బ్రతకాలంటే వాళ్ళనించి విడిపోవడమనుకున్నావా.'

'మరిదేమిటి.'

'తర్వాత చాలకథ జరిగింది. ఆయన దగ్గర నుంచి నెలకొక ఉత్తరం వస్తూ వుండేది — ప్రేమలేఖలుకాదు — బెదిరిస్తూ. నాన్న ఆ ఉత్తరాలు ఒకటిరెండు చూశాడు. ఇహ తర్వాత వాటిని నాకందించకండా పోస్టుమాన్ తేగానే అక్కడే చింపేసేవాడు. చివరికాయన కోర్టెక్కారు. నాన్నకూడా అందుకు సిద్ధమయారు. 'నాకూతుర్ని ఆకసాయివాడి దగ్గరకు పంపి వాడి చేతుల్లో దాన్ని చిత్రహింస చెయ్యనివ్వలేను' అన్నారు. ఇహనేముంది. గుట్టుగా సాగిపోయే సంసారం కోర్టుల పాలయింది.

'నేను రెంటికీ మధ్య వూగిసలాడేదాన్ని. చివరికి కోర్టువారు నా అభిప్రాయాన్ని అడిగినప్పుడు నాకేంచెప్పడానికీ తోచలేదు. క్రితం రాత్రి నాన్నగారు చెప్పిన మాటలవల్లో అనలేను కాని, చివరికి నేను విడాకులకే సమ్మతించాను. ఆయనకు కావలసిందీ అదే. విడాకులిచ్చిన రెండు వారాల్లో ఆయన మళ్ళీ పెళ్ళి చేసుకున్నారు'.

'పెళ్ళి చేసుకున్నాడా మళ్ళీ.'

'ఏం. చేసుకోకూడదా. ఆయన మగవారు.'

''అవును మగవాడు! వాడి కెంతయినా హక్కుంది. భార్య అనబడే జంతువుని స్పృహ తప్పి పోయేటట్టు బాదడానికీ, మూడు నాలుగు దినాలు తిండిపెట్టకండా పస్తులు పడుకోబెట్టడానికీ — ఎన్నిటికైనా వాడికి హక్కుంది.

తనకి పెళ్ళయాక రాధ తల్లిదండ్రులు ఆమెకు యెంత త్వరగా పెళ్ళి చేసెయ్యాలా అన్న తొందరలో ఈ సంబంధంలోగల బాగోగులు గాని కుర్రాడి మనస్తత్వాన్ని కూడా వాకబు చేయకండా ప్రధానం చేసేసి రెండు నెలల్లో అదేదో కానిచ్చేశారు. కుర్రాడి కుటుంబం పెద్ద ఆస్తిపరులుకాదు. చదువూ, సంస్కారం వున్న వాళ్ళు కాదు. అలాంటి కుటుంబంలో రాధ సుఖించ కలిగేది ఏమీ లేదని తండ్రి పెళ్ళయాక తెలుసుకోకలిగినా అది విధి ఖర్మ అనుకొని వూరుకున్నారు.

రాధ కాపరానికి వెళ్ళిన నాల్గవ రోజునుంచీ అత్తగారి మూతివిరుపులు ప్రారంభమయాయి. ఆమె మంచిచీరకట్టుకున్నా నగలుపెట్టుకున్నా, పౌడరు రాసుకున్నా, జడవేసుకున్నా, కళ్ళల్లో నిప్పులు పోసుకునేది. ఆ అసూయలో ఉన్నవీ లేనివీ కల్పించి కొడుకుతో చెబితే అతను నిజం తెలుసుకోకుండా గొడ్డుని బాదేట్టు బాదేవాడు ఈబాధలు పడలేక — పిల్లాడు పుట్టిన తర్వాత

ఒకసారి ఆత్మహత్యకు ప్రయత్నించి నలుగురి దృష్టిలో పడింది. ఈవిషయం వూళ్ళోవాళ్ళందరికీ తెలిసి పోవడంతో తమ పరువనే దాని కళంకం వచ్చి పడి పోయిందనీ అత్త మామలు భర్తా ఆమెను మరింత హింసించ మొదలు పెట్టారు.

ఒకనాడు రాధ ఎదురింటి జానకితో ఏదో మాటాడుకుంటూ నవ్వుకొంటూందట! ఆ నవ్వు మరది దృష్టిలో పడింది. ఈవార్త వెంటనే తల్లికీ పనిలోవున్న అన్నకూ తెలియ పరచేశాడు. అత్తగారు ఆనవ్వు ఆధారంగా యిన్ని కట్టు కధల్లి కోపంతో యింటికొచ్చిన కొడుకుతో — రాధమీద రంకుతనం మోపి చేతి కర్ర అందించింది.

పర్యవసానం రాధ వళ్ళు హూనం కావటం' మూడు దినాలు దొడ్లో జామి చెట్టుకు కట్టేసి నోట్లో కాస్త గంజయినా పోయక పోవటం. ఇదంతా చూసిన జానకి యిక ఓర్చుకోలేక రాధ తలిదండ్రులకు ఆకాశరామన్న ఉత్తరం రాసింది.

అప్పటినుంచీ రాధకు పుట్టిల్లే స్థిరమై పోయింది. ఎంతకని వాడి మనస్సు మారుతుందని ఆశతో ఎదురు చూడటం. చివరికి వాడే కోర్టెక్కడంతో కధ తారుమారయింది. తల్లికూడా విడాకులికి ఒప్పుకుంది, కాని కూతుర్నిక ఆకసాయివాడి దగ్గరకు పంపనంది.

రాధ ఇరకాటంలో పడింది: శరీరం మీద పాకే పురుగుని విదిలించి పారేసేటంత తేలికైంది కాదు విడాకులంటే! తన జీవిత సమస్య! తనుఎంత మొండిగా తిరగాలనుకున్నా తన గురించి మాటాడుకునే లోకంవుంది. తన బ్రతుకు తను బ్రతకాలనుకున్నా ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ వేలుపెట్టి చూపిస్తారు ప్రజలు. మొదట్లో ఈ ఒంటరి జీవితాన్ని తలచుకొని ఎంత భయపడి పోయిందో!

'అమ్మ చచ్చిపోవడం నీకు తెలుసుకదూ.'

తలవూపాడు రాజు నిశ్శబ్దంగా.

తల్లి జ్ఞాపకానికి వచ్చి రాధ కంఠం వణికింది.

'అమ్మ వున్నంత కాలం నాకా ఇంట్లో యే లోటూ, లోపం లేకుండా జరిగిపోయింది, కాని ఆవిడ పోయిన వెంటనే నాకు తెలిసొచ్చింది — అక్కడ నాకిక స్థానం లేదని. నాన్నకి వార్ధక్యం హెచ్చిపోయింది. పెద్దన్నయ్య విచిపోయాడు. రెండో అన్నయ్య ఎటూ చెప్పలేక, చివరికి భార్య పక్షమే వహించాడు. మూడో అన్నయ్యకూడా అలానే అంటీ అంటనట్టు దూరం దూరంగా తిరిగేవాడు. అమ్మ వున్నంతకాలం ఎవరి స్వార్ధాలు వాళ్ళల్లోనే వుండేవి. అమ్మ పోయింది. ఎవరికి వాళ్ళే ఇంటికియజమానులైపోయారు. ఆ కల్లోలంలో నా పరిస్థితి మరీ ఇరకాటంలో పడింది. ఏ పుట్టింట్లో నా బాల్యంగడచి, నా ముద్దు ముచ్చటా తీర్చబడిందో, అదే పుట్టిల్లు నాకు పరాయిదయింది. స్వతంత్రంగా నామటుకి నేను భోంచెయ్యడానికే భయం వేసేది. పిల్లాడికిన్ని పాలుపట్టుకునేందుకూ ధైర్యం చాలేదికాదు. రెండో వదినంటే భయం! చివరికి నాకొక్కటే ఉపాయంతోచింది. పర్యవసానం: నువ్వు వర్ణించిన ఈ ఆడవిలో, చెమ్మలూరే మట్టిగోడల గుడిశలో కాపరం.'

కళ్ళనీళ్ళు తుడుచుకొంది.

ఇంతకు ముందు ఇవే మాటలని నవ్విన రాధ ఇప్పుడు దుఃఖంతో కళ్ళు తుడుచుకోవడంలో గల అర్ధం ఒకంతట అర్ధం కాలేదు.

'నాకిక జీవితంలో ఏ ఆశలూ లేవు బావా! ఇదిగో వీణ్ణి పెంచి పెద్దవణ్ణి చేసి—స్త్రీని—అది భార్యేకానియ్, తోబుట్టువే కానియ్ — గౌరవించడం నేర్చుకునేట్టు చేయడమే నా కర్తవ్యం.'

తర్వాత చాలాసేపటివరకు నిశ్శబ్దం....

రాధ మెల్లగా లేచి దీపం వెలిగించి—

'లే బావా భోంచేద్దువుగాని' అని నీళ్ళుతెచ్చి ఇచ్చింది.

రాజు కాదనలేకపోయాడు. దొడ్లో కాళ్ళు కడుక్కుంటూ ఆ కొబ్బరి చెట్లనీ, దూరంగా కనిపించే గోదావరినీ, చల్లగాలినీ, ఆకాశాన్నీ, నక్షత్రాలనీ, చంద్రుణ్ణి చూశాడు. తనూ ఆ వాతావరణంలో రాధలా అనుభూతిని పొందాలనుకున్నాడు. చిత్రంగా ఆలోచించాడు కూడా.

ఆ కొబ్బరి చెట్లకింద, చల్లగాలిలో మడత కుర్చీలో పడ కొని ఆకాశంలోని నక్షత్రాలతో, వెన్నెలతో, మాట్లాడ కొంటూ వుంటే, కాళ్ల దగ్గర రాధ తలదాచుకొని ఏవో కలలు కంటూ వుంటే, బాబు దగ్గరగా వచ్చి తనని 'నాన్నా' అన్నపుడు తనకు కలిగే భావాలూ, అనుభూతే—

'బావా'

ఉలిక్కిపడ్డాడు.

'ఈ వాతావరణంగురించి ఆలోచిస్తున్నావా?'

చిరునవ్వుతో తల అడ్డంగా తిప్పాడు.

'లవును ఆలోచించలేవు.'

గతుక్కు మన్నాడు రాధ ఎత్తిపొడుపుకి.

లోపలికి మౌనంగా వచ్చాడు. విస్తట్లో వడ్డించింది.

'నువ్వు?'

'నువ్వు ముందు — అతిధివిగా.'

'అతిధివని నువ్వనుకుంటున్నావ్. కాని నేను నేను పాతచుట్టాన్నే. లే, నువ్వు కూడా మరో విస్తట్లో ఎడ్డించుకో—'

ఉలిక్కిపడింది రాధ.

'ఏ సరసనా?'

'ఏం?'

'అబ్బె, ఏం లేదులే.... నువ్వు కానియ్.' పక్కనే కొద్దిదూరంగా కూచుని విసనికర్ర తీసుకొని విసరటం మొదలుపెట్టింది.

"భోంచేస్తున్నంతసేపూ ఎవరూ మాటాడలేదు. భోజనం ముగిసాక లేచి పోతున్నపుడు మాత్రం రాధ కళ్ళు అశ్రుపూరితాలు కావడం చూసి, రాజు— తను భోంచేస్తున్నంతసేపూ, విసురుతున్న రాధని ఏవిధంగా వూహించుకొని తియ్యగా ఆ రెండు క్షణాలే కలలు కన్నాడో— ఆ కలలే రాధకూడా కాచి వుంటుందని నిశ్చయంగా నిర్ధారణ చేసుకున్నాడు.

భోంచేశాక ఇంటికి వెళ్ళాలనిపించలేదు. తన కోసం ఎదురు చూస్తూ వస్తువుండే ఒక ప్రాణి ఇంట్లో వుందని జ్ఞప్తికి రాలేదు. మెల్లగా దొడ్లోకి వెళ్ళి కొబ్బరి చెట్టుకింద పళ్ళు కుట్టుకుంటూ నిలబడ్డాడు.

'వాలు కుర్చీ తెస్తానుండు బావా'

వద్దని అనాలనుకుంటూనే మాటాడలేక పోయాడు.

మడత కుర్చీ తెచ్చింది. రాధ. వాల్చుకుని పడుకొంటూ 'నువ్వు భోంచెయ్యి అన్నాడు.

'ఫర్వాలేదులే, మళ్ళీ భోంచేసి వచ్చేలోపునే నువ్వు నిద్రపోతే? నీదసలే కుంభకర్ణుడి నిద్ర.'

రాజు నవ్వాడు. రాధకూడా కిల కిలమంది.

చిన్నతనంలో తనని 'కుంభకర్ణు'డని పిలిచి ఉడికించే క్షణాలు జ్ఞాపకమొచ్చి మరింత నవ్వుకున్నాడు.

'నీకు జ్ఞాపకముందా?'

'ఏవిటి?'

'చిన్నతనంలో ఒకనాడు నేను పడుకునివుంటే చెవిలో నీళ్ళుపోసి కుంభకర్ణయ్యా అని లేపితే నేను కోపంతో నిన్ను జోడుతో కొట్టాను....'

రాధ చెయ్యి చప్పున నొసటమీదికి వెళ్ళింది.

'ఇదిగో మచ్చ'

రాజుకి ఆ గాయం మచ్చ కనిపించలేదుగాని, దానిని చూడాలనే వంకతో కుర్చీలో నిటారుగా 'కూచుని, కనీకనిపించని మసగ వెన్నెల్లో ఆమె తల పట్టుకొని నొసటను చూడబోయాడు. 'ఏదీ?' అంటూ.

రాధ ఒక క్షణం చిరునవ్వుతో ఆ మచ్చను చూపించింది 'ఇదిగో ఇక్కడ బావా' అంటూ,, కాని మరుక్షణంలోనే ఆ 'బావ' తనకి పరాయివాడని గుర్తుకొచ్చినట్టుంది, చప్పున అతని చేతులు విదిలించేసుకొని, నిలబడిపోయింది.

రాజు సిగ్గుపడ్డాడు.

రాజు సిగ్గుపడ్డాడు.

చాలాసేపటివరకు యిద్దరిలో ఎవరూ మాటాడలేదు. తర్వాత రాధే మెల్లగా అంది.

మా చెల్లాయి నీకోసం ఎదురు చూస్తూ వుందేమో బావా!

రాజు అబద్ధమాడాడు.

అబ్బే! ఇందాకే సినిమాకు వెళ్ళింది.'

నిశ్శబ్దం.

చాలా చీకటి పడిపోయింది. ఈపక్క కుక్కలు చాలా వుంటాయి.—

ఫర్వాలేదు కుక్కలకు భయపడే దినాలు పోయాయి.

రేపు తప్పకుండా సుజాతను తీసుకొని రావాలి తనని యిహ దయచెయ్యమని సూటిగా చెప్పలేక యిలా మాట్లాడుతుందని రాజు గ్రహించక



## నీకొరకే... యం. శంకరరావు

పోలేదు. కాని తాను స్థలాన్ని విడిచిపెట్టలేక పోతున్నాడు. .. మెల్లగా లేచాడు.

వెళ్లొస్తాను అన్నాడు.

మంచిది బావా క్లుప్తంగా యిచ్చిన సమాధానానికి అతను బిగ్గరగా నవ్వకుండా వుండలేక పోయాడు.

ఆనవ్వు రాధకు అర్థంకాలేదు.

'ఇంత భయ మెందుకు రాధా!

'భయ మేమిటి?

ఇంతరాత్రివేళ ఒంటరిగావున్న నీతో ఒక మగాడు మాటాడుతున్నట్లు యిరుగు పొరుగు వాళ్ళు చూస్తే ఏమనుకుంటారో అని కదూ భయం.

అవ్వ!

నాకు తెలుసు రాధా! లోకాన్ని లెక్కచెయ్యకుండా ఎదురు తిరుగగలమని స్వతంత్రించినవాళ్ళు ఎక్కడికో మహారణ్యాలలోకి పోలేరు. వాళ్ళు మళ్ళా ఈ మనుష్యులమధ్య ఈ సమాజంలోనే బతకాలి. అందుకే మళ్ళీ ఆ లోకానికి భయపడుతారు సహజంగా. అయినా మనిద్దరి మనస్సులూ నిష్కల్మషంగా వున్నంతసేపూ ఈ గదిలో కూర్చున్న మనని ఏ పాపమూ అంటదు కదూ— అని వెళ్ళి పోయాడు మెల్లగా.

రాధ హృదిలో తుఫాను రేగింది.

మేఘాలు కమ్ముకొచ్చాయి. ఉరుములలా కావులూ పిడిపిడిలో కన్నీళ్ళు మ్రుతిగాయి.

గోదావరి ఒడ్డున నక్కలు కూసేయి. అంతా నిశ్శబ్దం. ఇలకోళ్ళ మోత.

చెవులు మూసుకుని భగవాన్ అని అనుకుని కొడుకుని హృదయానికి హత్తుకుని వలవలా ఏడ్చింది.

మర్నాడు పొద్దుటే సుజాతను తీసుకుని రాజవచ్చాడు. దొడ్లో కొడుక్కి స్నానం చేయించి తువ్వాలుతో వళ్ళు తుడుస్తున్నరాధ దృష్టిచప్పున సుజాతమీదపడింది. యిద్దరూ ముఖాలు చూచుకున్నారు. ఆమె ఎవరో తెలుసుకునేందుకు రాధ కాట్టేసేపు పట్టలేదు. సుజాతమాత్రం రాధను కుతూహలపూర్వకంగా చూసింది.

రాధగురించి పూర్తిగా సుజాతకు తెలుసు. ఆయున చెప్పిన మాటలనుబట్టి అందంలో రాధ దేవకన్నికల్ని తలదన్నుతుంది. రాత్రి వర్ణించిన దాన్నిబట్టి గుణంలో అనసూయనుకూడా మించింది.

రా చెల్లాయ్!

చిరునవ్వు నవ్వింది సుజాత. బాబుమీద కూచుంది. రాధకొడుకు బాబు, సుజాతవేపు దీక్షగా చూడ మొదలు పెట్టాడు.

ఎవరనుకున్నావ్ పిన్ని.

బాబు రాజను చూసినట్లు కాకుండా సుజాతకు చేతులందించి మీది కురికాడు. సుజాత బాబుని ఒళ్లోకి తీసుకుంది. రాజా నవ్వాడు.

ఏమిటి పెద్ద పరిచయమున్నట్లు దగ్గరకు అలా వచ్చేశాడు.

మాతృప్రేమ అంది సుజాత పెద్దమాట వుదహరిస్తూ.

అబ్బో! అన్నాడు రాజా. అంత ప్రేమవుంటే వాణ్ణి పెంచుకో."

"అక్క యిస్తుందా?"

రాధ నవ్వింది. బాగుందమ్మా! పెంచుకునే వాళ్ళు వుండాలికాని నేనుకూడా ఎవరికైనా పెంపకానికి వెళ్ళిపోవాలని వుంది."

అమాట ఎక్కడనుంచి వచ్చింది'' అన్నాడు రాజా.

"గుండెల్లో నుంచి."

"అయితే యింకేం సుజా! ఇద్దర్నీకూడా రేపు కలకత్తా వెళ్లేటప్పుడు తీసుకుపోదాం."

"ఈమాటలు ఎక్కడనుండి వచ్చాయో?"

"ఆయనమాట లెప్పుడూ గుండెల్లోనుండే వస్తుంటాయక్కయ్యా'' అంది సుజాత:

తర్వాత వారు పిచ్చాపాటీ చాలా మాట్లాడుకున్నారు. వెళ్ళిపోయేటప్పుడు సుజాత

"ఒకసారి నువ్వు మాయింటికిరా అక్కా''

అంది.

రాధ తలవూపింది.

సాయంకాలం రాజా మళ్ళీ వచ్చినప్పుడు బాబు అతనికి బాగా పరిచయమయి పోయాడు. చూడగానే చేతులందించి మీది కురికాడు.

"నీకు పరిచయమయిపోతే ఇహ నువ్వు వెళ్ళిపోయాక పేచీపెట్టి లంగ పెట్టుకుంటాడు బావా''

"ఎంగ్రా? చిన్నతనంనుంచి ఒకచోట కలిసి మెలిసి తిరిగిన మనమే పెళ్ళిళ్ళయిపోయాక లంగ పెట్టుకోలేకపోయాం. ఇక పంటాడు వాడికేం తెలుస్తుంది.''

రాధ గతుక్కుమంది.

తన మూగబాధను నిర్వచనాలలోకీ, పుఖాపిత్రాలలోకీ దింపదలుచుకోలేదు. తనకో విచిత్రమైన చిరుపరిధి ఏర్పడింది. దాన్లో సుఖాల్లేవు. సంతోషాల్లేవు. ఆనందా ల్లేవు. అహ్లాదా ల్లేవు. ఏమీలేని ఎడారి అది. అందులో ఒంటరిగా ఎటుచూస్తే అటు చీకటి. భయంతో వణికిపోతూ బాధతో, వ్యథతో, మూల్గుతూ, కాళ్ళూ చేతులూ తెగ తన్నుకుంటున్నా, నోట్లో ఒక్క గుక్కెడు నీళ్ళు పోసే దిక్కు లేదు. దిక్కుకూడా వుండదు. తన బ్రతుక్కి దారెటు? గమ్యమేటు? అసలు గమ్యమనే దేమిటి? తను ఎవరికోసం బ్రతికుంది?

ఈ బుడతడి కోసం. వీడు సుఖంగావుంటే చాలదా తనకి? వాడిని ప్రాణంతో సమానంగా చూసుకునే రాజా;

కానీ అనుమానం వేసింది. సుజాత బాబుని కొడుకులా చూసుకోగలదా?

"నీ కా భయం అవసరం లేదు రాధా! బాబుని చదివించి పెంచి పెద్దవాణ్ణిచేసే బాధ్యత నాది రాధా! ప్రమాణం చేస్తున్నాను.''

ఆమె చేతిలో చెయ్యి వేశాడు. రాధ కళ్ళలో నుంచి అశ్రువులు రాలిన రాలాయి. చాలాసేపు నిశ్శబ్దం.

"బావా! బాబును నీ చేతుల్లో పెడుతున్నాను' అంది. తర్వాత మాటలు ఆమె గొంతుకను విడిచిరాలేదు.

